# Bhimalapuram.co.in

# Shell Scipts- బాష్ సూత్రములు

## 1 ఇతర రూపములు

ఆంగ్లము తెలుగు

## 2 బాష్ సూత్రములు

లైనక్స్ విధానమును నడుపించు మాధ్యము *shell* అనబడును. `csh, rsh, ksh, bash` అని పలు రకములైన `shells` ఉన్నవి. వీటిలో బాష్ (`bash`) ఎక్కువగ వాడబడుచున్నవి. ప్రధానమైన లైనక్స్‌లలో సామాన్యముగ బాష్ వాడబడుచున్నది. కనుక బాష్‌తో వాడబడు సూత్రములను గురించి వివరింపబడినవి.

బాష్ చాల చాతుర్యము గల మాధ్యము. చాల సరళమైన ధోరణి/శైలి గలది. సెడ్, ఆక్ వంటి వసతుల ఆదేశములను, పేర్ళ్ వంటి భాషలను కలిపి బాష్ సూత్రములలో వాడవచును. సెడ్, ఆక్‌ల ఆదేశములను వరుసగ ఉపయోగింపవచ్చును. పునర్వృత్తము`loop`ల అవసరముగల క్రియలను బాష్ సూత్రములద్వార సులభముగ చేసుకొనవచ్చును. సుదీర్ఘమైన/క్లిష్టమైన క్రియలను చాల చిన్న బాష్ సూత్రముల ద్వార చేసుకొనవచ్చును.

వాక్యావళి: ఈ సూత్రములు `"#!/bin/bash"` అను వాక్యముతో సామాన్యముగ ప్రారంభింపబడును. పేరులో అంత్యమున `.sh`అను ప్రత్యయము చేర్చుట ఉచితము. `shell` సూత్రములను `chmod` అదేశము ఉపయోగించి ప్రయోగాత్మకము (`executable`)గ చేయ వలెను. తరువాత "./" అను చిహ్నమును `script` పేరుతో కలిపి ఆదేశము ఇవ్వవలెను (`"./name of Script.sh"`). `

**ఉదాహరణము - మా అనుభవము:** తోడి రాగము పేరు "తోండి" అని వ్రాయబడినది. "for f in a*html do sed -i '46 s/తోండి/తోడి/' $f done". అను shell సూత్రముతో ఈ పొరపాటు సవరింపబడినది. ఈ ఒక చిన్న సూత్రముతో 40 కీర్తనలలోని పొరపాటుని - 15 విభాగములలోని 15000 కీర్తనలను వెదకి- సవరించుట సాధ్యమైనది.

## 3 వెనక్కి

విభాగము ఆంగ్లము తెలుగు తెలుగులిపిలేదు